ప్రజాశక్తి

బుధవారం 3 జులై 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



కలెక్టర్ హరినారాయణన్ బదిలీ

నూతన కలెక్టర్‌గా ఆనంద్

ప్రజాశక్తి - నెల్లూరు : రాష్ట్రం ప్రభుత్వం మంగళవారం పలువురు ఐఎఎస్ అధి కారులను బదిలీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ రాష్ట్రంలో 12 జిల్లాలకు కలెక్టర్ల ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ గా పని చేస్తున్న ఎం హరి నారాయణన్‌ను బదిలీ చేశారు. ఆ స్థానంలో 2016 బ్యాచ్‌కి చెందిన ఐఎఎస్ ఒ ఆనంద్‌ను నియ మిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఒ ఆనంద్ కేరళలోని మలప్పురం జిల్లాకు చెందినవారు. త్రివేండ్రం ఇంజ నీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌లో ఇంజనీరింగ్ పట్టభద్రులయ్యారు.



ఓ ఆనంద్, కలెక్టర్

కుష్టు వ్యాధి నివారణకు ప్రత్యేక కార్యాచరణ : కలెక్టర్

ప్రజాశక్తి -నెల్లూరు : జిల్లాలో కుష్టు వ్యాధిపై ఉన్న అపోహల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్ లోని శంకరన్ హాలులో కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమంపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో జులై 18 నుంచి ఆగస్టు 2 వరకు 15 రోజులు పాటు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టనున్నారు. కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. కలెక్టర్ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని తెలియజేసే పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఖాదర్ వలీ, జిల్లా పరిషత్ సీఈఓ కన్నమ నాయుడు, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి హేనా సుజన్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సురేంద్రబాబు ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

స్థానిక సమస్యలు పరిష్కరించాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి -నెల్లూరు

25వ డివిజన్ డివైఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల పరిష్కరించాలని సచివాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. మంగళవారం బుజ బుజ నెల్లూరు పరిధిలో ఉన్న భగత్ సింగ్ కాలనీ,వికలాంగుల కాలనీ,నాయుడు కాలని ,శివాజీ కాలని ,తల్పగిరి కాలనీ , ఆర్టీసీ కాలనీ,అంబేద్కర్ కాలనీ, ఇంద్రనగర్, రాంనగర్, కేకే కాలనీ, న్యూ కాలనీ, తదితర కాలనీలలో సమస్యలు డ్రైనేజ్ కాలువలు, డ్రైనేజ్ కాల్వల్లో ఉన్న పూడిక తీయాలని ,మురుగు నీరు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, దోమలకి ఫాగింగ్ మిషన్ ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు విష జ్వరాలు ,మలేరియా, డెంగ్యూ వాటి అరికట్టాలని కోరారు. డివైఎఫ్ఐ రూరల్ కన్వీనర్ గోను చైతన్య ,డివైఎఫ్ఐ రూరల్ కమిటీ సభ్యులు యు పవన్, ఉయ్యాల శ్రీనివాసులు , పి పుల్లయ్య, టి శ్రీనివాసులు, ఎస్ కె ఆరిఫ్, చందు, గిరి, డివైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు కొండా ప్రసాద్, తిరుపాలు, సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి కృష్ణమూర్తి, ఎస్ వెంకయ్య ఉన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు

ఆగస్టు 5,6 తేదీల్లో నెల్లూరు నగరంలో జరిగే సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని కందుకూరు టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్ఎ గౌస్ పిలుపునిచ్చారు. పట్టణంలోని అంకమ్మ గుడి వద్దనున్న సిఐటియు, ప్రజా సంఘాల కార్యాలయంలో కందుకూరు టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం మంగళవారం జరిగింది.ఈ సమావేశానికి సిహెచ్ మల్లికార్జున్ అధ్యక్షత వహించారు. కందుకూరు టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్ఎ గౌస్ మాట్లాడుతూ ఆటో కార్మికులు చాలీచాలని ఆదాయాలతోటి ఇబ్బందులు పడు తున్నారని, ఒకవైపు పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగిపో యాయన్నారు. పన్నుల భారం ఎక్కువైందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు నింగినంటుతున్నాయన్నారు.వీటికి తోడు ప్రైవేటు ఫైనాన్స్ వడ్డీ భారాల కారణంగా ఆటో కార్మికులు జీవనం కష్టమవుతుందని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఆటో కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 5, 6 తేదీల్లో నెల్లూరు నగరంలో జరిగే సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలన్నారు. యూనియన్ అధ్యక్షులు సిహెచ్ మల్లికార్జున్ మాట్లాడుతూ యూనియన్ నిర్మాణం కోసం కమిటీలో మార్పులు చేసినట్లు తెలిపారు. అధ్యక్షులుగా సిహెచ్ మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులుగా ఎం నరసింహ, ఏ మాధవ, కార్యదర్శి ఉప్పు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిలు ఎన్ చెంచురామయ్య ,డి దినేష్, కోశాధికారిగా జి ఏసు, కమిటీ సభ్యులుగా పి వెంకటేశ్వర్లు ,ఆర్ మాలాద్రి, డి నారాయణ, రవిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న ఎస్ఎ గౌస్

పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు జనార్ధన కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం దాత తోకల వెంకటేశ్వర్లు విద్యార్థులకు నోట్సు, ప్యాడ్స్, పెన్నులు తదితర విద్యా సామాగ్రిని అందజేశారు. కందుకూరు మండలం, మోపాడు గ్రామానికి చెందిన తోకల వెంకటేశ్వర్లు రూ. 10 వేల విలువ చేసే విద్యా సామగ్రిని విద్యార్థులకు అందజేశారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలని కోరారు. వారికి మంచి భవిష్యత్తు ఇచ్చి బంగారు బాటలు వేయాలని కోరారు పాఠశాల హెచ్ఎం జి రామలక్ష్ము మాట్లాడారు. తోకల వెంకటేశ్వర్లు అందించిన సహాయానికి కతజ్ఞతలు తెలిపారు. సి ఆర్ పి ప్రతిభ ,పి శాంతకుమారి, బి పద్మజ, రాధిక ఉన్నారు.

4న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాక

ప్రజాశక్తి - నెల్లూరు

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 4న నెల్లూరు నగరానికి రానున్నట్లు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం తాడేపల్లి నుంచి హెలికాప్టర్ లో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు చేరు కుంటా రన్నారు. అనంతరం అక్కడ నుంచి రోడ్డు మార్గంలో జిల్లా కారాగారంలో ఉన్న మాచర్ల మాజీ ఎంఎల్ఎ పిన్నెల్లి రామకష్ణారెడ్డిని ములాఖత్‌లో కలుస్తారని తెలిపారు. అనంతరం తాడేపల్లి చేరుకుంటారన్నారు.

యాప్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపులు

ప్రజాశక్తి -నెల్లూరు : ఎపిఎస్‌పిడిసిఎల్ యాప్, వెబ్ సైట్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించాలని ఎస్ఈ వి. విజయన్ విద్యుత్ వినియోగదారులను కోరారు. మంగళవారం ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా పరిధిలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులను ఎపి ఎస్‌పిడిసిఎల్ మొబైల్ యాప్, ద్వారా చెల్లించాలని కోరారు.

స్కూల్ బస్సును ఢీకొన్న లారీ

క్లీనర్ దుర్మరణం - 20 మంది విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి-కావలి : ముసునూరు టోల్ ప్లాజా వద్దమంగళవారం ఆర్ఎస్ ఆర్ స్కూల్ బస్సును మినీలారీ డీ కొంది. దీంతో బస్సు క్లీనర్ దుర్మరణం చెందాడు. 20 మంది విద్యార్థులకు గాయాల య్యాయి. ఈ సంఘటన నెల్లూరు జిల్లా కావలి మండలం ముసునూరు టోల్‌ప్లాజా వద్ద మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. స్కూల్ బస్సు గౌరవరం నుంచి టోల్ ప్లాజావద్ద ఉన్న ఆర్ఎస్ఆర్ స్కూల్ కు బస్సు వస్తుంది. వెనుక నుంచి మినీ లారీ బస్సును ఢీకొంది. దీంతో గేట్‌లో ఉన్న క్లీనర్ దేవరాల చినకొండయ్య(35) అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. బస్సులోని 20 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతిచెందిన క్లీనర్‌ను పోస్టు మార్టం నిమిత్తం కావలి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలోని గాయ పడిన క్షత గాత్రులను ఎంఎల్ఎ కావ్యకృష్ణారెడ్డి పరా మర్శించారు. మృతుని కుటుంబానికి రూ.50వేలు ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారులను పరామర్శిస్తున్న నాయకులు

4న విద్యా సంస్థలు బంద్

ప్రజాశక్తి -నెల్లూరు

నీట్, నెట్ పరీక్ష పేపర్ లీకేజీను నిరసిస్తూ విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు ఆధ్వర్యంలో విద్యా సంస్థలు బంద్ నిర్వహిం చను న్నారు. మంగళవారం నగరంలోని జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ దేశగౌరవ ప్రతిష్టలకు విశిష్టమైన నీట్ పరీక్షలో అవక తవకలు జరిగాయన్నారు. ఈ నీట్ పరీక్ష నిర్వహించే ఎన్ టి ఏ ను రద్దు చేయాలని బాధిత విద్యార్థులు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు మొరపెట్టుకున్నా స్పందన లేకపోవడం దారుణమని విమర్శించారు. బాధిత విద్యార్థులకు న్యాయం చేస్తామని గాని నీటి పరీక్షను మళ్లీ నిర్వహిస్తామని చెప్పి గానీ ప్రకటన ఇవ్వకపోవడం దారుణమన్నారు నీట్ పరీక్షా పత్రాల లీకులకు కారణమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలన్నారు. పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ నేపథ్యంలో 4న జరిగే విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వి నరేంద్ర కార్యదర్శి మెండా శ్రీహర్ష , నాయకులు చరణ్, శివ, జీవన్, ప్రశాంత్, ఏ.ఐ.ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్, అధ్యక్షులు పవన్ కిషోర్, నగర అధ్యక్షులు శివం వర్మ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్థాన్ ఆకాష్, జీవన్, కిరణ్, నాగసాయి, పి.డి.ఎస్.యు నగర కార్యదర్శి కే.ఆసిర్ ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలి : సిపిఐ

ప్రజాశక్తి -నెల్లూరు : ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవం ప్రత్యేక హోదా అని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సంతపేట లోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రం విభజన తర్వాత దాదాపు పది సంవత్సరాలు గడుస్తు న్నప్పటికీ ఆంధ్ర రాష్ట్రానికి కేంద్రం ప్రత్యేక హెూదా ఇవ్వకపోవడం దారుణమన్నారు 2019 ఎన్నికల ముందు మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి మన వెనక 25కి 25 ఎంపిలు గెలుచుకుంటే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకొస్తానని ఆర్భాటంగా హామీలు చేశారన్నారు. ఆ మాటలు నమ్మి ప్రజలు ఓట్లు వేసి జగన్మోహన్ రెడ్డికి అధికారం కట్టబెట్టితే, ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చినటువంటి ఏ మాట కూడా నిల బెట్టు కోలేదన్నారు.దీంతో ప్రజలు 2024లో జగన్మోహన్ రెడ్డిని ఓడించి తగిన గుణపాఠం చెప్పి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేశారన్నారు. చంద్రబాబు నాయుడు స్పందించి రాష్ట్ర ప్రయోజనాల కోసం యువత భవిష్యత్తు కోసం ప్రత్యేక హోదా కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షానవాజ్, సిపిఐ కోవూరు నియోజకవర్గ కార్యదర్శి మున్వర్ , శంకర్, షబ్బీర్, షాకీర్, రియాజ్, కిషోర్, అశోక్ ఉన్నారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని ఓగూరు గ్రామం ఆది ఆంధ్ర కాలనీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పినట్టుగా ప్రతి ఇంటికి వెళ్లి రూ. 7 వేలు పింఛన్ అంద జేసినట్లు డెయిరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు సచి వాలయ సిబ్బందితో కలిసి మంగళవారం పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కందుకూరు నియోజకవర్గం ఎస్‌సిసెల్ అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగి మానవత్వం

పజాశక్తి-కందుకూరు : పట్టణంలోని జనార్ధన్ కాలనీలో మొదటి సచివాలయం అడ్మిన్ రాంబాబు మానవత్వాన్ని చాటుకున్నాడు. ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ పంపిణీ అతని క్లస్టర్ లోని ఒక మహిళ క్యాన్సర్ తో బాధపడుతూ గుంటూరులో చికిత్స పొందుతోంది. ఆమెకు డ్మిన్ రాంబాబు అతని సొంతఖర్చులతో గుంటూరు వెళ్లి హాస్పిటల్లో రూ 7000 పెన్షన్‌ణు అందజేశారు.రాంబాబును పలువురు అభినందించారు.



వైసిపి కార్యకర్తలతో 'బుర్రా' భేటి

ప్రజాశక్తి-కందుకూరు : ,కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మంగళవారం పార్టీ నాయకులు,కార్యకర్తలతో సమావేశ మయ్యారు. కందుకూరు నియోజ కవర్గంలోని మండలాల్లో పార్టీ పరిస్థితులపై సమావేశంలో బుర్రా కార్య కర్తలను అడిగి తెలుసుకున్నారు. నాయకులు, కార్యకర్తలు పలు విషయాలు బుర్రా దృష్టికి తీసుకెళ్లారు.

అమరావతి రైతుల పాదయాత్రకు సంఘీభావం

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్రంలో కొత్తగా టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో రాజధాని అమరావతి నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఈ సందర్భంగా రాజధానికి భూములు ఇచ్చిన రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తిరుమల వెంకన్నను దర్శించుకోవడానికి, అమరావతి నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. దాదాపు 30 మంది రైతులు చేపట్టిన పాదయాత్ర, మంగళవారం ఉలవపాడుకు చేరుకుంది. రాజధాని ప్రాంతంలోని తాడికొండ ఎంఎల్ఎ తెనాలి శ్రావణ్ కుమార్‌పాల్గొని పాదయాత్రకు మద్దతు తెలిపి రెండు కిలోమీటర్ల దూరం వారితో కలిసి నడిచారు .ఉలవపాడు మండలంలో టిడిపి నాయకుడు పొడపాటి సుధాకర్ ఆధ్వర్యంలో రాజధాని రైతులకు ఘనస్వాగతం పలికారు. ఉలవపాడులోని టిడిపి కార్యాలయంలో కొద్దిసేపు రైతులు సేదతీరారు. తర్వాత కే.రాజుపాలెం అడ్డరోడ్డు వద్ద స్థానికులు రైతులను కలిసి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఉలవపాడు మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు పొడపాటి సుధాకర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్, ఉలవపాడు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు సన్నెబోయిన ప్రభావతి, మండల తెలుగు యువత అధ్యక్షుడు తొట్టెంపూడి మాల్యాద్రి, పార్టీ నాయకులు దాసరి వెంకటరావు, రాచగర్ల శివ కుమార్, షేక్ ఖాదర్ భాష, అమ్మనబ్రోలు శ్రీను, చెరుకూరి వంశీకష్ణ, మద్దెల రామారావు, బొడ్డు బాలకష్ణ, వెంకటరమణ, వి శంకర్, నారాయణ పాల్గొన్నారు.



'ఈకెవైసి'పై ఆందోళన వద్దు..

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అర్హతకు సంబంధించి ఈకేవైసీ చేయించు కోవాల్సిన వినియోగదారులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పలువురు పేర్కొన్నారు. మండల కేంద్రమైన వలేటివారి పాలెంలోని సురక్ష ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయ పరిధిలో 3,700, మండల పరిధిలోని పలు గ్రామాల్లో కనెక్షన్ ఉన్న కందుకూరు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో 4700 మొత్తంగా వలేటివారిపాలెం మండలంలో 8400 మంది గ్యాస్ కనెక్షన్ వినియోగదారులు ఉన్నారు. ఎన్నికలకు ముందు టిడినపి మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకంలో భాగంగా గ్యాస్ వినియో గదారులకు ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తామని ప్రకటించింది. ఆ పార్టీ ప్రభుత్వాన్నిఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో వాటిని పొందేందుకు ఉచిత సిలిండర్ల పథకం కోసం గ్యాస్ కనెక్షన్ వినియోగదారులందరూ తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. . దీంతో గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులందరూ తమ గ్యాస్ కనెక్షన్లకు ఆధార్, ఫోన్ నెంబర్‌లను అనుసంధానం (ఈకేవైసీ) చేయిం చుకోవాలని, లేనిపక్షంలో ఉచిత గ్యాస్ సిలిండర్లకు తాము ఎక్కడ అర్హత కోల్పోతామన్న ఆందోళనతో గ్యాస్ వినియోగదారులందరూ ఏజెన్సీ కార్యాలయాల వద్దకు పరుగులు తీస్తున్నారు.

వలేటివారిపాలెంలోని గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద ఈకెవైసి కోసం గుమికూడి ఉన్న మహిళలు

నెలాఖరు వరకు సమయం ఉంది..

చెరుకూరి వంశీకష్ణ,
సురక్ష ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, వలేటివారిపాలెం.

గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు ఈకేవైసీ కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వలేటివారిపాలెం సురక్ష ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు చెరుకూరి వంశీకష్ణ స్పష్టం చేశారు. వినియోగదారులు ఈకేవైసీ చేయించు కునేందుకు ఈ నెలాఖరు వరకు సమయం ఉందన్నారు. ఈకేవైసీ ప్రక్రియ పూర్తి అయ్యేందుకు ఒక్కొక్క వినియో దారుడికి కనీసం 15 నిమిషాల సమయం పడుతుందని, సమయం ఉన్నందువల్ల వినియోగదారులు ఆందోళన చెందవద్దని సూచించారు. తమ పరిధిలోని గ్యాస్ కనెక్షన్ వినియోగదారులందరికీ తప్పనిసరిగా ఈకేవైసీ పూర్తి చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని వర్తింప చేస్తామని వంశీకష్ణ పేర్కొన్నారు.

డిగ్రీ కోర్సుల ఆన్‌లైన్ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు

2024-25 విద్యా సంవత్సరానికి బిఎ, బిఎస్‌సి, బీ.కాం. డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించి ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యా మండలి నోటిఫికేషన్ ప్రకారం ఆన్ లైన్ అడ్మిషన్ ప్రక్రియ ఈనెల 2 నుంచి ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం రవి కుమార్ తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొనేందుకు గడువును జూలై 2వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్ణయించారు. 5వ తేదీన కళాశాలలో ధ్రువ పత్రాల పరిశీలన, 11 నుంచి 15 వరకు కోర్సుల ఆప్షన్ల ఎంపిక 19 వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. విద్యార్థుల కోసం కళాశాలలో ఆన్ లైన్ అడ్మిషన్ హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్, డా.యం. రవి కుమార్‌తెలిపారు. వివరాలకు 8686368689, 9490300526, 9440 221228 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.



టిఆర్ఆర్ కళాశాల ఇదే..

విద్యుత్ భద్రతపై అవగాహన

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు

విద్యుత్ భద్రతపై ప్రతి ఒక్కరు అవ గాహన కలిగి ఉం డాలని అదాని పోర్ట్స్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటె డ్ గ్రూప్ హెచ్ ఆర్ హెడ్ జై కురాణ పేర్కొన్నారు. ఆదా ని కష్ణపట్నం పో ర్టులో నిర్వహిస్తున్న జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలు మంగళవా రంతో ముగిశాయి. ఈ సందర్బంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జై కురాణ మా ట్లాడుతూ విద్యుత్ భద్రతపై ప్రతి ఒ క్క రూ అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యుత్ ప్రమాదాల వల్ల దేశంలో ప్రతి ఏడాది వందల మంది మతి చెందుతున్నారన్నారు. విద్యుత్ ప్రమాదాల నుంచి ఏ విధం గా రక్షణ పొందాలి ? భద్రత చర్యలు ఎ లా చేపట్టాలి ? అనే విషయాలపై ఆయన వివరించారు. విద్యుత్ భద్రతలపై ఆదాని కష్ణపట్నం పోర్టు ఎల క్ట్రిక ల్ హెడ్ ఎస్ .జి నాగేశ్వరరావు అవగాహన కల్పించారు. సి ఓఓ రాజన్ బాబు, అడ్మిన్ హెడ్ గ ణేష్ శర్మ, కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జి వేణుగోపాల్ ఉన్నారు.

మాట్లాడుతున్న హెచ్ఆర్ హెడ్ జై కూరాణ

ఘనంగా పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రభుత్వ పాలనకు గవర్నర్ పేట్ టు గవ ర్నర్ పుస్తకం మార్గదర్శినిగా నిలు స్తుందని తమిళనాడు గవర్నర్ ఆర్ ఎస్ రవి పేర్కొన్నారు. తమిళనాడు మాజీ గవర్నర్ పి.ఎస్. రామమోహ న్ రావు జ్ఞాపకాల సంపుటిగా రచిం చిన'గవర్నర్ పేట్ టు గవర్నర్ హౌ స్' పుస్తకావిష్కరణ ఘనంగా జరిగింది. ప్రొఫెసర్ సిఎంకె రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి చెన్నై, రాజ్ భవన్, భారతీయార్ హాలు వేదికగా నిలి చింది. ఆర్‌బి ఐ మాజీ గవర్నర్, డాక్టర్ సి. రంగరా జన్, పశ్చిమ బెంగాల్ మాజీ గవర్న ర్, ఎంకె నారాయణన్, అఖిల భార త తెలుగు సమాఖ్య, అధ్యక్షులు, ప్రొఫెసర్ సీఎం కే రెడ్డి తదితరుల స మక్షంలో ఈ పుస్తకాన్ని తమిళనాడు గవర్నర్ ఆర్ ఎన్ రవి ఆవిష్కరించారు.మొదటి ప్రతిని డా క్టర్ సి రంగరాజన్ అందుకున్నారు. ముందుగా పీఎస్ రామమోహన్ రా వు పుస్తక రచనలో తన అనుభవా లను పంచుకున్నారు. 2002 నుంచి రెండేళ్ల పాటు తమిళనాడు గవర్నర్ గా సేవలందించినట్లు తెలిపారు. ఎం కె నారాయణన్, డాక్టర్ సి రంగరాజ న్ పుస్తక సమీక్ష చేశారు. ముఖ్య అ తిథి ఆర్ ఎన్ రవి మాట్లాడుతూ ప్రభుత్వ పాలన వ్యవస్థకు ఈ పుస్తకం మార్గదర్శిని వంటిదని అన్నారు. వి భిన్న కోణాల జ్ఞాన సంపత్తిగా అభివ ర్ణించారు. అలాగే దేశ రాజకీయ పరి స్థితులకు సంబంధించిన వివరాల ను తెలిపారు. చివరిగా ప్రొఫెసర్ సీ ఎం కే రెడ్డి వందన సమర్పణ గావిం చారు. అతిథులు సత్కారాలను అంద ుకున్నారు. పలువు రు వైస్ ఛాన్స్ లర్లు, ఉన్నతాధికారు లు, తెలుగు సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఏదేమైనా తమిళనాడు రాష్టంలో నలుగురు గ వర్నర్లు పాల్గొన్న ఓ ప్రత్యేక కార్యక్ర మానికి జిల్లాకు చెందిన ప్రముఖ వై ద్య నిపుణులు, ప్రొఫెసర్ సీఎంకె రె డ్డి అధ్యక్షత వహించడం విశేషం.



మాట్లాడుతున్న ప్రొఫెసర్ సిఎంకె రెడ్డి

అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రతి సర్వేపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి: సిబ్బంది చేపట్టే ప్రతి సర్వే అవగాహన కార్యక్రమాలు పకడ్బందీగా ఉండాలని ఆలసత్వం వహిస్తే అట్టి వారిపై చర్యలు తప్పవని గండిపాలెం వైద్యాధికారిని డాక్టర్ ఎం.శివ కల్పన పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని గండిపాలెం పిహెచ్ సిలో ఆశా కార్యకర్తల డే సందర్భంగా ఆశ, ఎఎన్ఎం లకు, ఎం.ఎల్.హెచ్.పి లకు స్టాప్ డయేరియా నివారణ డెంగీ వ్యతిరేక మాసోత్సవం పై ఒక్కరోజు శిక్షణలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎం.ఎల్.హెచ్.పి లు ఏ.ఎన్.ఎంలు,ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది ప్రతి గృహాన్ని సందర్శించి 5సంవత్సరాల లోపు పిల్లలకు,డయేరియా లక్షణాలు ఉన్నాయా అనే విషయాలపై సర్వే నిర్వహించి, లక్షణాలు ఉన్న 5 సంవత్సరాలు లోపు పిల్లల గృహంలో 2 ఓ.ఆర్.ఎస్ పాకెట్లు,14 జింక్ మాత్రలు పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం అప్పసముద్రం గ్రామంలో వైద్యాధికారిని వినీత ప్రజలకు అవగాహన కల్పించారు. ముందుగా స్టాప్ డయేరియా పోస్టర్లను విడుదల చేసి స్టాప్ డయేరియా డెంగీ వ్యతిరేక మాస ఉత్సవాలపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సి.హెచ్.ఓ, శివకుమారి, మలేరియా సబ్మిట్ అధికారి ఎస్.జి.నౌషద్ బాబు, ఆరోగ్య విద్యాధికారి కలసపాటి.వెంకటసుబ్బయ్య, ఆరోగ్య పర్యవేక్షకురాలు టి అంకమ్మ, ఎం ఎల్హెచ్పిలు, ఆరోగ్య సహాయకులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించండి:మంత్రి ఆనం

ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు చెరువు అలుగు వాగుపై పలుచోట్ల ఉన్న ఆక్రమణలను తొలగించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు..ఆత్మకూరు లోని ఆర్డిఒ కార్యాలయంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మంగళవారం ఇరిగేషన్ , ఆర్ అండ్ బి శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆత్మకూర్ కు చెందిన న్యాయవాది కె.వి శేషారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ ప్రసాద్ తదితరులు అలుగు వాగు పంట కాలువ ఆక్రమణల గురించి గత మూడేళ్లుగా చేస్తున్న పోరాటాన్ని మంత్రి దృష్టికి ఆ మేరకు వారు వినతి పత్రం అందజేశారు. ఆత్మకూరు పట్టణానికి సంబంధించిన స్పార్క్ సిటీ యాజమాన్యం చెరువు (మిగులు జలాలు) వెళ్లే అలుగు వాగును ప్రభుత్వ భూమిని ఆక్రమణ చేసినట్లు ఇరిగేషన్ ఉన్నతాధికారులు సర్వే జరిపి తెలియజేసి ఉన్నారని తెలిపారు.ఈ మిగులు జలాల కాలువను వాసిలి చెరువుకు ఆ తర్వాత కుప్పురుపాడు చెరువు లను నింపుతాయన్నారు .స్పార్క్ సిటీ యాజమాన్యం ఆక్రమించినందువలన ఈ గ్రామాలకు చెందిన రైతుల భూములకుసాగునీరు అందకుండా పోతుందని తెలిపారు. గత మూడు సంవత్సరాల నుంచి ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ కి పలు పర్యాయాలు ఫిర్యాదు చేసి వినతి పత్రాలను రైతు సంఘాలు అఖిలపక్షాల ఆధ్వర్యంలో అందజేసి ఉన్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త న్యాయస్థానానికి కూడా ఫిర్యాదు చేసి ఉన్నామన్నారు. దాంతో స్పందించిన మంత్రి అలుగు కాలువలను క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంత్రితో మాట్లాడుతున్న న్యాయవాది

క్షతగాత్రులకు ఎస్ఎఫ్ఐ పరామర్శ

ప్రజాశక్తి-కావలి: కావలి టోల్ ప్లాజా వద్ద ఉన్నటువంటి ఆర్.ఎస్.ఆర్ స్కూల్ బస్ యాక్సిడెంట్ బాధిత పిల్లలను ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించారు. ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు పి.మవీన్, వై.ఉదయ్ గాయపడిన పిల్లలను సందర్శించి జరిగిన సంఘటనపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వై.ఉదయ్ పి.మవీన్ మాట్లాడుతూ కావలి పట్టణం నుంచి సుమారు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆర్.ఎస్.ఆర్ సీబీఎస్సీ స్కూలుకు నిత్యం పిల్లలు వెళుతుంటారన్నారు. ఈసంఘటనపై ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపించిన నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూలు యాజమాన్యంపై తగు చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు . కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా సెక్రటరీ హర్ష తో పాటు కావలి పట్టణ ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు

ప్రజాశక్తి-కోవూరు: పార్టీ కోసం పనిచేసిన వారు ఎవరూ అధైర్య పడొద్దు అందరం కలిసిమెలిసి ప్రజాసమస్యల కోసం ముందుకు సాగుదామని మాజీ ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. వైఎస్సార్ సిపి మండల సేవా దళ్ అధ్యక్షుడు గాజుల మల్లికార్జున్ కి ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. ప్రస్తుతం విశ్రాంతి తీసుకొంటున్న మల్లికార్జున ను మంగళవారం ప్రసన్నకుమార్ రెడ్డి పరామర్శించి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు . ఆయన వెంట నిరంజన్ బాబు రెడ్డి, సుబ్బారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, నరసింహులు రెడ్డి, మొర్ల మురళి, రమణయ్య, వెంకటేష్ గౌడ్, సర్పంచ్ వాణి, రాజ, సురేష్, తదితరులున్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ ప్రసన్న

మురగళ్లలో భూసార పరీక్షలు..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది ద్వారా మట్టి నమూనా సేకరణ ద్వారా భూసార పరీక్షలు నిర్వహిస్తున్నట్లు. ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా కిషోర్ బాబు మాట్లాడుతూ 2024- 25 సంవత్సరానికి గాను నేలలోని పోషకాల శాతం చౌడు భూములు పునరుద్ధరణ మరియు వేయబోవు పంటలకు కావలసిన ఎరువులు మోతాదును తెలుసుకొను టకు రాష్ట్ర ప్రభుత్వం మట్టి నమూనా సేకరించి భూసార పరీక్షలు ఉచితంగా చేసి పరీక్షా ఫలాలను అందిస్తుందన్నారు. ఆత్మకూరు మండలానికి 767 మట్టి నమూనాలు లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది. ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు. భూసార పరీక్షలు చేయించుకోదలచిన రైతులు ఆయా ఆధార్, పొలం పాస్ పుస్తకం కాపీలతో సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి సందర్శించి సరైన పద్ధతిలో మట్టి నమూనాలు సేకరించి నెల్లూరులోని భూసార పరీక్షా కేంద్రానికి పంపి, భూసార పరీక్ష ఫలితాలను అందిస్తారు. ప్రస్తుతం భూసార పరీక్షలు చేయించుకోవడం ద్వారా తర్వాత సీజనల్ లో వేయబోయే పంటలకు ఏ యే ఎరువులు ఎంత వేయాలో తెలుస్తుందని తెలిపారు.

భూసార పరీక్షలు చేస్తున్న అధికారి

ఘనంగా 'బీద' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి.

సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు గంగపట్నం లికిత ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్య క్రమంలో కేక్ కటింగ్ చేసిన అనంతరం వృద్ధులకు దుప్పట్లు, పేదలకు నిత్యావసర వస్తువులు అందజేశారు.

దేశ చరిత్రలో పెన్షన్ పంపిణీ నిలిచింది...

ప్రజాశక్తి-ఉదయగిరి

కీర్తిశేషులు ఎన్టిఆర్ భరోసా పెన్షన్ గా పంపిణీ చేయడం సంతోషదాయకమని కృష్ణంపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసామాజిక పింఛన్లు ఇంటి వద్దనే పంపిణీ చేయడం తో పంచాయతీ తో పెన్షన్ లబ్ధిదారుల గడపగడపలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.

అభివృద్ధి దిశగా పరుగులు:మంత్రి ఆనం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరును అభివృద్ధి పథంలో ముందుంచేందుకు అధికారులందరూ కృషి చేయాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు ఆర్డిఒ కార్యాలయంలో రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా స్థానిక పాలిటెక్నిక్ కాలేజీ, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ అతిథి గృహాలను మంత్రి సందర్శించారు. కాలేజీలో మౌలిక వసతుల లేమి పై విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకురాగా, వెంటనే తాగునీటి సౌకర్యం కల్పించాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ ఫజీజుల్లా ను ఆదేశించారు. రెండు వారాల్లో పని పూర్తి చేసి తనకు నివేదిక అందించాలని తక్షణ ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న పంచాయతీ రాజ్ అతిథి గృహాన్ని తొలగించి ఆధునిక వసతులతో నూతన నిర్మాణానికి తగు ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆర్డిఒ కార్యాలయంలో ప్రధాన శాఖల సమీక్ష సందర్భంగా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ పదేళ్ళ క్రితం ఆత్మకూరు నూతన రెవెన్యూ డివిజన్ గా ఏర్పడినప్పటికి, ఇంకనూ ఆ స్థాయి అభివృద్ధికి నోచుకోకపోవడం విచారకర మన్నారు. ఆత్మకూరును మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసినప్పుడు భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రాష్ట్రం లో ఎక్కడా లేని విధంగా వంద కోట్ల వ్యయంతో రక్షిత మంచినీటి వసతి సౌకర్యాలు కల్పిం చామన్నారు. అయినప్పటికీ బాలికల గురుకుల పాఠశాల, పాలిటెక్నిక్ కాలేజీ వంటి ప్రభుత్వ సంస్థలకు తాగునీటి సౌకర్యం కల్పించకపోవడం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శన మన్నారు. అదేవిధంగా నియోజకవర్గం లోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుటకు అధికారులు తమ వంతు సహకారం అందించాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు కలసికట్టు గా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అధికారులు శాఖల వారీగా ప్రణాళికలు రచించుకొని సంసిద్ధంగా ఉండాలన్నారు. ఆత్మకూరు పట్టణంలో రెవిన్యూ, మున్సిపల్ శాఖలు సమన్వయం తో పనిచేసి ప్రభుత్వ స్థలాలను గుర్తించి కాపాడా లన్నారు. అదేవిధంగా వర్షాల సీజన్ రాబోతున్నందున చెరువులు, కాలువల్లో పూడిక తీత, గుర్రపు డెక్క తొలగింపు వంటి మరమత్తు పనులు పూర్తిచేసి రైతాంగానికి అండగా నిలవాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి ఆదేశించారు. సమావేశంలో ఆత్మకూరు ఆర్డిఒ మధులత, మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు, టిడిపి నాయకులు ధనుంజయ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణ మోహన్, ఆర్ అండ్బి ఎస్ఇ గంగాధర్, పంచాయతీ రాజ్ ఎస్ఇ అశోక్ కుమార్, టిడిపి నాయకులు తాళ్లూరి గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు దావా పెంచల రావు, మున్సిపల్ ఛైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, చల్లా రవికుమార్ రెడ్డి, సుంకర పెంచలయ్య చౌదరి, కేత విజయభాస్కర్ రెడ్డి, ఇందూరు వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఉపాధి హామీ పనులు ఆపొద్దు

ప్రజాశక్తి-నెల్లూరు

రాజకీయ కారణాలతో ఉపాధి హామీ పనులు ఆపొద్దని వ్యకాస జిల్లా కార్యదర్శి మంగళపుల్లయ్య అన్నారు. మంగళవారం డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్ నెల్లూరులో వ్య.కాస.జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ వెంకమరాజు అధ్యక్షతన జిల్లా కమిటీ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ పలు తీర్మానాలు చేసిందన్నారు. జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ పనులు లేక కూలీలు ఇబ్బంది పడుతున్నారన్నారు. వ్యవసాయ కూలీలకు ఆసరాగా ఉన్నటువంటి ఉపాధి హామీ పనులు కూడా ఎన్నికలు తదితర అంశాలతో ఈ రెండు నెలల కాలంగా అక్కడక్కడ అరాకొరగా పనులు జరుగుతున్నాయన్నారు. జిల్లా మొత్తం అన్ని మండలాల్లో పనులు ప్రారంభం చలేదని ఎన్నికలు అయిపోయిన తర్వాత పాత వర్కార్డులతో ఉన్న పనులు మాత్రమే చేపించారన్నారు. అది కూడా కొన్ని మండలాల్లో మాత్రమే పనులు చేపట్టారన్నారు. ప్రస్తుతం రాజకీయ కారణాలతో గ్రామాల్లో గతంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు మార్చి అధికార పార్టీకి అనుకూలంగా ఉండే వారిని పెట్టుకోవాలని ఉద్దేశంతో గ్రామాల్లో నాయకులు పనులు ఆపి ఉన్నారన్నారు. అందువలన పనులు లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా కూలి 300 రూపాయల వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లాలోని అన్ని మండలాల్లో అన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు మార్చే కారణంతో పనులు ఆపకుండా పనులు ప్రారంభించాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి, సంఘం జిల్లా కమిటీ సభ్యులు బట్ట పెద్దబ్బయ్య, బెల్లంకొండ నాగమ్మ, భూలోకం కాంతారావు, గండవరపు విజయ్ కుమార్, తంబి రమణయ్య, నక్క రాధయ్య, ముత్యాల నాగయ్య, దుంపల ఏడుకొండలు, తలారి దేవదానం, దువ్వూరు జాను, గరికపాటి మాల్యాద్రి, బీసీ భాస్కర్ ,పాదర్తి మస్తానయ్య,తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్య.కాస జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య

విద్యార్థులకు పలకలు పంపిణీ

ప్రజాశక్తి-కోవూరు

బుచ్చిరెడ్డిపాలెం మండలం కాగులపాడుగ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక గిరిజన పాఠశాలలో చదువుతున్న బాలబాలికలకు బుచ్చిరెడ్డిపాలెం సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి పివి రత్నం పాల్గొ న్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుటకు నిరుపేదలకు మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రభు త్వం అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. యూనిఫారాలు, బూట్లు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అన్ని అందుబాటులో ఉన్నాయన్నారు. మీరందరూ బాగా చదువుకోవాలన్నారు. పిల్లల తల్లిదండ్రులకు అమ్మ ఒడి పథకం కూడా లభిస్తుందన్నారు. సొసైటీ అధ్యక్షుడు మాట్లాడుతూ పేదలకు ఆస్తి అనేది చదువు ఒక్కటేనన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలి మీ ఊరికి మీ గ్రామానికి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. గత 20సంవత్సరాల నుంచి సేవా కార్యక్రమం చేస్తున్నామన్నారు. మాకు ప్రతి కార్యక్రమానికీ దాతల ద్వారా సహకరించి చేస్తూ ఉంటామన్నారు. ఈ కార్యక్రమానికి సహాయం చేసిన దాతలు విజయ కుమార్ సంస్థ తరపున అభినందనలు తెలియ జేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, రాజ్యలక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకలు, నోట్‌బుక్‌లు అందజేస్తున్న దృశ్యం

చంద్ర మధుసూదన్, వెంకయ్యలకు సన్మానం

ప్రజాశక్తి-వరికుంటపాడు

తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, మాజీ కన్వీనర్ చంద్ర వెంకయ్యలకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మహమ్మద్ ఆసీఫ్ యువ నాయకులు మట్ల వినోద్ ఘనంగా సన్మానించారు. మంగళవారం పామూరులోని వారి స్వగృహంలో వారు మర్యాదపూర్వకంగా కలిసి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఘన విజయంకు కృషి చేసినందుకు వారిని శాలువాలు పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విరువూరు గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మహమ్మద్ ఆసిఫ్ యువ నాయకులు మట్ల వినోద్ యాదవ్ మాట్లాడుతూ మెట్ట ప్రాంత అభివృద్ధి వలసలు నివారణ నిరుద్యోగ నిర్మూలన ఒక్క శాసనసభ్యులు కాకర్ల సురేష్ తోనే సాధ్యమన్నారు. ఆయన గెలుపునకు కృషి చేసిన వీరిని అభినందించడం సంతోషంగా ఉందన్నారు. ఉదయగిరి దశ దిశ మార్పు చేసేందుకు సొంత నిధులు లెక్కచేయని సేవమూర్తులైన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సారధ్యంలో ఉదయగిరి నియోజకవర్గ ప్రజల నిరుద్యోగులు వలసల నివారణ మహిళల అభివృద్ధి చేయగలిగే శాసనసభ్యులు వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పరిపాలన ముందుకు సాగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.


సన్మానిస్తున్న దృశ్యం

చిత్రపటాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలోని గణేశ్వర పురం సచివాలయంలో యువ నాయకులు పేరం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చిత్రపటాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు s సాధ్యమన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ఐదు హామీలపై తొలి సంతకం చేసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని అన్నారు.కార్యక్రమంలో సింగం రెడ్డి వీర రాఘవరెడ్డి, గంటా ఖాజావలి, తదితరులు పాల్గొన్నారు.

వరుస చోరీలతో బెంబేలు

ప్రజాశక్తి-సంగం: పట్టణంలో అర్ధరాత్రి వరుస చోరీలు కలకలం సృష్టించాయి. గ్రామం లో ఒకే సారి తాళం వేసిన నాలుగు ఇళ్లను టార్గెట్ చేసిన దుండగులు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి తలుపులు పగులగొట్టి చోరీలకు పాల్పడ్డారు. బంగారం,నగదు చోరీ చేశారు. సుమారు నాలుగు ఇళ్లలో ఐదు లక్షల రూపాయల నగదు,కొంత మేర బంగారం చోరీ జరిగింది.బాధితుల ఫిర్యాదు మేరకు చోరీ జరిగిన ఇళ్లను ఎస్ఐ నాగార్జున రెడ్డి పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరిస్తున్నామని తెలిపారు.

డయేరియా నివారణపై అవగాహన

ప్రజాశక్తి-సంగం: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి డెంగీ,డయేరియా నివారణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పి హెచ్ సి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు.డయేరియా డెంగీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు.ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

98.89 శాతం పెన్షన్ పంపిణీ పూర్తి

ప్రజాశక్తి-ఉదయగిరి: మండలంలోని 17 పంచాయతీలలో ఎన్టిఆర్ భరోసా వితంతు వృద్ధాప్య, వికలాంగ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల పెన్షన్ లబ్ధిదారుల పెన్షన్లు పంపిణీ చేశామని ఎంపీడీఓ డి. ఈశ్వరమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ ఎన్టి ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ మండలంలో 98.89 శాతం పూర్తి చేస్తామన్నారు. 4,963 మంది పెన్షన్ దారులు ఉండగా అందులో 4909 లబ్ధిదారులకు పెన్షన్ ను పంపిణీ చేశామన్నారు. మిగిలిన 54 మందిలో 34 మంది మృతి చెందారని 20 మంది పెన్షన్ లబ్ధిదారులు ఉపాధికోసం ఇతర ప్రాంతాలకు వివిధ కారణాలవల్ల అందు బాటులో లేరని తెలిపారు.

కార్మికులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం.

ప్రజాశక్తి-బిట్రగుంట: కార్మికులను ఆదుకోవడంలో తెలుగుదేశం ప్రభుత్వం విఫలమైందని బోగోలు మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. మంగళవారం సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో వచ్చిన నుండి ఇసుక కొరత వలన భవన నిర్మాణ కార్మికులకు పని దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. ప్రస్తుతం నిత్యావసర ధరలు కొండెక్కడంతో పాటు కూరగాయల ధరలకు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని తెలిపారు. ఉపాధి హామీ రూ.400 పెంచి వారికి 200 రోజులు పని దినాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కడ నూతల కమిటీ సభ్యులు పొట్లూరి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణంలోని బ్రిడ్జి సెంటర్ లో విభిన్న ప్రతిభావంతుల నాయకుడు మండవ వెంకట్రావు ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిం చారు.ఈ కార్యక్రమం లో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డిపాల్గొని వికలాం గులతో కలసిపాలాభిషేకంనిర్వహించారు.

రక్తదానం చేస్తున్న దృశ్యం

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-దగదర్తి

రాజ్యసభ సభ్యులు మనసున్న మహారాజు జన్మదిన వేడుకలు బిఎంఆర్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలో మంగళవారం బ్లడ్ బ్యాంక్ నిర్వహించారు. బ్లడ్ బ్యాంకులో ఉత్సాహంగా ఎంప్లాయిస్,అభిమానులు అందరూ కలిసి బ్లడ్ బ్యాంకులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఎఎంసి మాజీ చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం యాదవ్ ూ విచ్చేసి కేక్ కటింగ్ చేసి అందరికీ శుభాకాంక్షలు చెప్పారు. కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ నగల కిరణ్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ బిఎంఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఎంతోమందికి జీవన ఉపాధి కల్పిస్తూ రాజకీయంలో ఎన్నో మంచి ఉన్నత పదవులను సాధిస్తూ మనసారా కోరుకుంటున్నాని తెలిపారు. కార్యక్రమంలో బిఎంఆర్ జనరల్ మేనేజర్ శంకర్ నారాయణ రావు, బిఎంఆర్ గ్రూప్ జనరల్ మేనేజర్ సుకుమార్ రెడ్డి, బిఎంఆర్ ఏజీఎం వీరస్వామి, బ్రహ్మానంద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

ప్రజాశక్తి-కోవూరు

పెన్నా పరివాహక ప్రాంతమైన వేగూరు నుంచి బుదవారం తెల్లవారుజామున ఇసుకను అక్రమంగా తరలిస్తోన్న ట్రాక్టర్‌ను కోవూరు ఎస్ఐ రంగనాద్ గౌడ్ పట్టుకొని స్టేషన్‌కి తరలించారు. .అనుమతులు లేకుండా ఇసుక రవాణ చేస్తే చట్ట పరంగా చర్యలు తప్పవని తెలిపారు.ఈ విషయంలో ఎంఎల్ఎ కూడా గట్టిగా ఉన్నారని తెలిపారు. ఇటీవల జరిపిన సమావేశంలో కూడా అక్రమ రవాణాను అరికట్టాలని తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

కలెక్టర్‌తో కోవూరు ఎంఎల్ఎ భేటీ

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కలెక్టర్ హరినారాయణన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ బంగ్లాకు చేరుకున్న ప్రశాంతిరెడ్డి కలెక్టర్‌తో భేటీ అయి వివిధ అంశాలపై మాట్లాడారు. కోవూరు నియోజకవర్గానికి సంబంధించి పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అదే విధంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆమె మాట్లాడారు. నిధులు, పెండింగ్ పనులను ప్రశాంతిరెడ్డి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరి నారాయణన్ కోవూరు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరి స్తామన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధికి సంబంధించి కార్యక్రమాలపై తప్పకుండా దృష్టి సారిస్తామని కలెక్టర్ తెలిపారు.

In The Court of The III[rd] Addl. Junior Civil Judge : Nellore
O.S.No.291/2023
M/s. Canara Bank, (e-Syndicate Bank), Rep.by its **Branch Manager,** Survepalli Branch, SPSR Nellore District. - Plaintif
Vs
1. M/s. Srinivasa Cutpieces,
Prop. **Kudumula Radhamma,**
W/o **Srinivasulu,** R/o Pudiparthi Village, Venkata Chalam Mandal, SPSR Nellore District.
and 2 others - Defendants
Notice
To,
D1. M/s. Srinivasa Cutpieces,
Prop. **Kudumula Radhamma,**
W/o **Srinivasulu,** R/o Pudiparthi Village, Venkata Chalam Mandal, SPSR Nellore District.
D3. Kudumula Srinivasulu,
S/o **Ramanaiah,** R/o Pudiparthi Village, Venkata Chalam Mandal, SPSR Nellore District.
పై నెంబరు కేసులో వాది మీ మీద పై వారి కోర్టులో బ్యాంక్‌లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే24-07-2024** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
పి.చందన, B.Com., B.L.,
ఎం.ఉపేంద్ర, B.A., B.L.,
వాదితరపు అడ్వకేట్స్, నెల్లూరు.

In The Court of The 1st Addl.Junior Civil Judge : Nellore
O.S.No.994/2019
M/s. Corporation Bank, Nellore Branch, Rep.by its **Senior Branch Manager,** Nellore, SPSR Nellore District. - Plaintif
Vs
1. Para Sandeep
2. Para Mamatha - Defendants
Notice
To,
D1. **Para Sandeep,** S/o **P.Sampath,** D.No.24-1-47, Rottla Street, Mulapet, Nellore City, SPSR Nellore District.
D2. **Para Mamatha,** W/o **P.Praveen Raju,** D.No.26-3-713, Sneha Nagar, Near Leprasy Hospital, B.V.Nagar, Nellore City, SPSR Nellore District.
పై నెంబరు కేసులో వాది మీ మీద పై వారి కోర్టులో బ్యాంక్‌లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే24-07-2024** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., P.hd.,
వాదితరపు అడ్వకేట్, నెల్లూరు.

IN THE COURT OF THE HONOURABLE SENIOR CIVIL JUDGE, PRODDATUR
E.P.No. 39/2019
O.S.No. 119/2016
Vardhireddy Siva Reddy, Son of Chengal Reddy, aged about 52 years, Hindu, Cultivation, Residing at Kapu Street, Badvel Town and Post, Y.S.R. Kadapa District. **...Petitioner/D.Hr**
Vs
Chagam Obul Reddy, S/o Chagam Papi Reddy, Aged about 56 years, Hindu, Business, Residing at Mypadu Road, Nellore Town and Post, SPSR Nellore District. **...Respondent/J.Dr**
ప్రకటన
ఈ నెంబరు E.P. ని D.Hr, J.Dr పైన రాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు దాఖలు చేసినారు. అట్టి E.P.లో J.Dr అయిన మీరు రాజశ్రీ కోర్టు వారి నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమేమనగా 23/07/2024వ తేదీన వాయిదా ఉంటు ఉన్నది. కావున పై నెంబరు E.P. నందు ఉదయం 10.30 గం॥లకు మీరు పైన తెలిపిన కోర్టు నందు హాజరై ఏమైన ఆక్షేపనలు ఉన్న యెడల మీరు గాని, మీ వకీలు ద్వారా గాని తెలుపుకొనవచ్చును. లేనంతట రాజశ్రీ కోర్టు వారు మిమ్మల్ని ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.
వాయిదా తేది: **23/7/2024.**
//By Order of the Court//
బి.సి.మాదయ్య,
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
O.S No.291 of 2022
Andhra Pragathi Grameena Bank Podalakuru Branch, Rep.by its Branch Manager) **...వాది**
Vs
1. Mattepu Dhanalakshmi & another **...ప్రతివాదులు**
To
Mattepu Dhanalakshmi (D.1)
W/o. Venkateswarlu, R/o. Maruthi Nagar, Podalakuru Village & Mandal, S.P.S. Nellore Dist.
దావానోటీసు
పై నెంబరు దావాలో పరిహారంలోను రికవరీ నిమిత్తం వాది మీమీద దావా దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తము తే.26.07.2024దికి వాయిదా వేసి యున్నారు. కావున వాయిదా రోజు ఉదయము 10:30 గంటలకు మీరు స్వతహాగాగానీ, సంపూర్ణముగా సంజాయిషీ పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు వున్నా యెడల తెలుపుకోవచ్చును. లేని యెడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.
ఇట్లు
చిల్లకూరు రఘునాథరెడ్డి,
వాది తరపు న్యాయవాది